**పత్రికాప్రకటన** **కాకినాడ, జూన్ 3, 2020.**

జిల్లాలో ల్యాండ్ రికార్డుల ప్యూరిఫికేషన్ తో పాటు ల్యాండ్ సర్వే పనులను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయనున్నట్లు జాయింట్ కలక్టర్ (ఆర్) జి.లక్ష్మీశ తెలిపారు.

బుధవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖామాత్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, సిసిఎల్ఏ నీరబ్ కుమార్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉషారాణిలతో కలిసి వెలగపుడి సచివాలయం నుండి ల్యాండ్ రికార్డుల ప్యూరిఫూకేషన్, ల్యాండ్ సర్వే పై జిల్లా జాయింట్ కలక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ కలక్టర్ కార్యాలయపు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జాయింట్ కలక్టర్(ఆర్) లక్ష్మీశ డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఇతర అధికారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసి లక్ష్మీశ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన గ్రామ సచివాలయాల సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి ల్యాండ్ రికార్డుల ప్యూరిఫికేషన్ , ల్యాండ్ సర్వే పనులను వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వే పనులను సకాలంలో ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయడం జరుగుతుందని జేసి లక్ష్మీశ వివరించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ టి.సరోజ పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )